నేడు సీపీఐ సమావేశం

జహీరాబాద్, జనవరి 19: జహీరాబాద్ పట్టణంలోని తమ్మడ్‌పల్లిలో శనివారం సీపీఐ సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలొద్దీన్ తెలిపారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని తమ్మడ్‌పల్లిలో జిల్లా కార్యవర్గ సమావేశానికి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లును పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. జిల్లా కార్యవర్గ సమావేశానికి జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఈటీ నర్సింహ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వి.ప్రకాశ్ రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, జహీరాబాద్ మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి చంద్రశేఖర్ హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

24న బాలికల దినోత్సవం

సంగారెడ్డి, జనవరి 19: జిల్లాలో బాలికా దినోత్సవాన్ని ఈ నెల 24న ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి సంధ్యరాణి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలు శుక్రవారం ప్రారంభం కాగా 24వరకు కొనసాగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బాలల రక్షణ, బాలికల్లో నైపుణ్యాభివృద్ధిపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలికలకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని, బాల్య వివాహాల నిర్మూలనకు మత పెద్దలతో సమావేశాలు, పరిశుభ్రత కిట్ల పంపిణీపై వర్కషాప్ వంటి కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.

కొల్లూర్‌లో ఆర్చరీ పోటీలు

రామచంద్రాపురం, జనవరి 19: తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్ డీపీఎస్ స్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం ఆర్చరీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను డీపీఎస్ జాయింట్ డైరెక్టర్ డోలిచాన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలో మానసిక ఒత్తిడిని జయించేలా క్రీడా పోటీలు ఉపయోగపడుతాయని తెలిపారు.

ఆర్చరీ పోటీల్లో విద్యార్థులు

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

రాయికోడ్, జనవరి 19: చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రాయికోడ్ మొదటి అంగన్‌వాడీ కేంద్రంలో 'భేటీ బచావో భేటీ పడావో' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తల్లులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పిస్తే పౌష్టికాహారం అందుతుందన్నారు. అనంతరం హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. సమావేశంలో పంచాయతీ కార్యాదర్శి గోవింద్‌రావు, అంగన్‌వాడీ టీచర్ సక్కుబాయి ఉన్నారు.

గీతంలో ప్రమాణ ఫెస్టివల్‌లోగో ఆవిష్కరణ

పటాన్‌చెరు, జనవరి 19: గీతం ప్రమాణ ఫెస్టివల్ ఫిబ్రవరి 8 నుంచి 10 వరకు ఉంటుందని ఫెస్ట్ కన్వీనర్ త్రినాథరావు శుక్రవారం పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో డు రోజులపాటు సాంకేతిక, సాంస్కృతిక, యాజమాన్య (టెక్నో, కల్చరల్, మేనేజ్‌మెంట్ ఫెస్ట్) పండుగ ఉంటుందని తెలిపారు. ఈ ఫెస్ట్‌లో భాగంగా నవీకరించిన లోగోను ఇటీవల ఆవిష్కరించినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 9640248588, 9365043965.
NTW-323058

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

LOST

★I, BORPAT JAGADEESHWAR REDDY, S/o. B. Sangareddy, Age: 30 Yrs., R/o. H.No. 17-49, Bombay Colony, Ramchandrapuram Town & Mandal, Sangareddy Dist., T.S. I Lost My Passport bearing No. L4105952, while travelling from Lingampally to My above said home on 01-01-2024. If anybody found, please Contact: 9885999424.
NT-299276

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న ఒప్పందములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పరిహారం చెక్కు అందజేత

నారాయణఖేడ్, జనవరి 19: గతేడాది సికింద్రాబాద్‌లో జరిగిన రైలు ప్రమాదంలో నారాయణఖేడ్ మండలం నర్సాపూర్ చిన్న తండాకు చెందిన వడిత్య రజిత ప్రాణాలు కోల్పోగా, ఆమె కుటుంబానికి మంజూరైన రూ. 9లక్షల పరిహారం చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే హరీశ్‌రావు, బీఆర్ఎస్ నాయకుడు రవీందర్‌నాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్‌నాయక్ బాధిత కుటుంబానికి పరిహారం అందేలా కృషి చేసి న మాజీ మంత్రి హరీశ్‌రావు, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎంఏ బాసిత్, సీతారాం తండా సర్పంచ్ రాజునాయక్ ఉన్నారు.

చెక్కు అందజేస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

పాత పంటలను సంరక్షించాలి

జహీరాబాద్, జనవరి 19: పాత పంటల సంరక్షణకు రైతులు కృషి చేయడంతో పాటు సాగు చేయాలని డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ మహిళా సభ్యులు కోరారు. శుక్రవారం జహీరాబాద్ మండలంలోని శేకాపూర్, జంలై తండాల్లో పాత పంటల జాతర నిర్వహించారు. వర్షధారంగా చిరుధాన్యాల పంటలు సాగు చేస్తున్నామని గిరిజన మహిళా రైతులు తెలిపారు. చిరుధాన్యాలు కొనుగోలు చేసేందుకు ప్రజలు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని, పశువుల ఎరువులు వేసి పంటలు సాగు చేస్తున్నామన్నారు.

ఒక రైతు 15 నుంచి 25 రకాల పంటలు పండిస్తున్నట్లు తెలిపారు. గిరిజన తండాల్లో తైదలు, కొర్రలు, పుండి, కందులు ఎక్కువగా సాగు చేస్తున్నామని చెప్పారు. గిరిజన తండాల్లో డీడీఎస్ మహిళలు పాత పంటలతో ఎడ్ల బండ్లకు పూజలు చేసి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో జాతర నిర్వాహకులు వినయ్‌కుమార్, చాందిబాయి, గ్రా మస్తులు నాగుచౌహన్, ప్రేంసింగ్, చుక్క మ్మ, జనరల్ నర్సమ్మ, పూలమ్మ, లక్ష్మమ్మ, చంద్ర మ్మ, విజయలక్ష్మి, మంజుల చిన్న నర్సమ్మ, అల్లోల్ నర్సమ్మ పాల్గొన్నారు.

శేకాపూర్ తండాలో పాత పంటల జాతరలో పాల్గొన్న మహిళా రైతులు

పాత పంటల విత్తనాలతో ఎడ్ల బండ్ల ర్యాలీ

మద్యం తాగి వాహనం నడపొద్దు

జహీరాబాద్, జనవరి 19: మద్యం తాగి వాహనం నడపొద్దని జహీరాబాద్ రవాణా శాఖ యూనిట్ ఎంవీఐ జయప్రకాశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని మహీంద్రా అండ్ మహీంద్ర ఫ్యాక్టరీ వద్ద ఉద్యోగులకు, కార్మికులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

రహదారిపై ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు, ఎంవీఐ జయప్రకాశ్‌రెడ్డి

మైనార్టీ గురుకులంలో ప్రవేశాలు

అందోల్, జనవరి 19: అందోల్ మైనార్టీ బాలుర, బాలికల గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, ఆసక్తిగల విద్యార్థులు ఫిబ్రవరి 6వ తేదీలోగా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ బహుమతి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిల్లో విద్యా బోధన, అన్ని వసతులతోపాటు నాణ్యమైన భో జనం ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 7331170824,7995057917 ను సంప్రదించాలని సూచించారు. www.tmreistelanagana.cgg.gov.in ద్వారా పూర్తి సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పటాన్‌చెరు గురుకులంలో..

పటాన్‌చెరు, జనవరి 19: మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పటాన్‌చెరు మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ హేనా మార్లిన్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి ఐదో తరగతి ఇంగ్లిష్ మీడియంలో మొత్తం 80 సీట్లు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. ముస్లిం మైనార్టీలకు 51, క్రిస్టియన్ మైనార్టీలకు 5, బుద్ధ 1, జైన 1, పార్సి 1, సిక్కు 1 సీట్లు కేటాయించినట్లు వివరించారు. నాన్ మైనార్టీ కోటాలో ఎస్సీ 5, ఎస్టీ 3, ఓసీ 2, బీసీలకు 10 సీట్లు కేటాయించినట్లు తెలిపారు. ఇంటర్ ప్రథ మ సంవత్సరంలో ఎంపీసీ 40, బైపీసీ 40 సీట్లకు గాను ముస్లిం మైనార్టీలకు 30, నాన్ మైనార్టీల్లో బీసీలకు 5, ఎస్సీ 2, ఎస్టీ 2, ఓసీలకు 1 చొప్పున కేటాయించినట్లు పేర్కొన్నారు. కార్పొరేట్‌కు ధీటుగా విద్యార్థులను తయారు చేస్తున్నామన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ఫిబ్రవరి 6తో ముగుస్తుందని తెలిపారు.

బీవీఆర్ మోహన్‌రెడ్డి ఇన్నోవేషన్ స్కూల్ ప్రారంభం

సంగారెడ్డి, జనవరి 19(నమస్తే తెలంగాణ): సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో నిర్మించిన బీవీఆర్ మోహన్‌రెడ్డి స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్ మాట్లాడుతూ ఐఐటీ పాలక వర్గం చైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డి ఐఐటీ క్యాంపస్‌లో స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ యువతకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఐఐటీ పాలకవర్గం చైర్మన్ బీవీఆర్‌మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంజయ్‌మూర్తి, ఐఐటీహెచ్ డైరక్టర్ బీఎస్ మూర్తి పాల్గొన్నారు.

బీవీఆర్ మోహన్‌రెడ్డి ఇన్నోవేషన్ స్కూల్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్

అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తాం

గుమ్మడిదల, జనవరి 19: పేదలు వ్యవసాయం చేసుకొని ఉపాధి పొందడానికి అసై న్డ్ భూములను ఇస్తే, కొంతమంది ఆభూములను వ్యవసాయేతర భూములుగా మార్చుతూ ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం సరికాదని తహసీల్దార్ గంగాభవాని హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని అన్నారం గ్రామంలోని 261 సర్వేనంబర్‌లోని రెండు ప్రాంతాల్లో కొంతమంది అసైన్డ్‌భూముల్లో ఐదు ఇండ్లు నిర్మించడంతో ఆ నిర్మాణాలను గిర్దావర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో దయాకర్‌తో కలిసి కూల్చివేయించారు. ఇకపై అసైన్డ్ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గురువారం కూడా అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన విషయం తెలిసిందే.

అక్రమ నిర్మాణాలను కూల్చివేయిస్తున్న అధికారులు

హరితహారం మొక్కలను సంరక్షించాలి

న్యాల్‌కల్, జనవరి 19: హరితహారం కింద మొక్కలు నాటి సంరక్షించాలని మండల అభివృద్ధి అధికారి వెంకట్‌రెడ్డి ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని గంగ్వార్, మిర్జాపూర్(బి) గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలో హరితహారం మొక్కల పెంపకంతోపాటు ప్రభుత్వం మంజూరు చేసిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయాగ్రామాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పొలం గట్లు, రోడ్లకు ఇరువైపులా ఎవెన్యూ ప్లాంటేషన్ కింద నాటిన మొక్కలు ఎండిపోకుండా రోజూ నీరు పోసి సంరక్షించాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డులను తరలించాలని పంచాయతీ కార్యదర్శులను సూచించారు.

మెదక్ ఎంపీ అభ్యర్థిగా అవకాశమివ్వండి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీరయ్యయాదవ్

సంగారెడ్డి, జనవరి 19: బీఆర్ఎస్ అభివృద్ధికి పనిచేస్తూ తనవెంట నడిచిన కార్యకర్తలను కాపాడుకుంటూ వస్తున్న తనకు త్వరలో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బీరయ్యయాదవ్ విన్నవించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కలిసి కేటీఆర్‌కు వినతిపత్రం, తన బయోడేటను అందజేశారు. రాష్ట్రంలో గొల్ల కురుమల జనాభా దాదాపు 50లక్షల వరకు ఉందని, వారి ప్రతినిధిగా తనకు అవకాశం ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. పార్టీలో ఎలాంటి పదవులు ఆశించలేదని, కార్పొరేషన్ పదవులకు పైరవీలు చేయలేదన్నారు. అవకాశం ఇస్తే భారీ మెజార్టీతో విజయం సాధించి కేసీఆర్‌కు కానుకగా ఇస్తామన్నారు.

తారా కళాశాలలో జాతీయ సదస్సు

సంగారెడ్డి, జనవరి 19: పరిశోధన రంగంలో నూతన పరిజ్ఞానం పెంచుకోవడానికి విద్యార్థులకు జాతీయ సదస్సులు దోహదపడతాయని తారా ప్రభుత్వ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటేశం అన్నారు. శుక్రవారం తారా ప్రభుత్వ కళాశాలలో 'పరిశోధన-జీవ శాస్త్రంలో నవీన సరళులు' అనే అంశంపై రెండురోజుల జాతీయ సదస్సు ప్రా రంభించారు. ఈ సదస్సుకు వాసవి-మాఇల్లు సంస్థ ఆర్థిక సహకారం అందించింది. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక రంగం లో నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యం పెరుగుతున్నదని తెలిపా రు. సదస్సుకు వచ్చిన ప్రతిఒక్కరి అభిప్రాయాలు విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ సదస్సులో ఐఐటీ జీవశాస్త్ర విభాగాధిపతి రాజకుమార్ వీరప్ప, అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్‌కే.రాఘవేంద్ర, మిథున్‌కుమార్ రాథోడ్, నాగరాణి, అన్నపూర్ణ, శ్రావ ణి, విజయ, పద్మజ పాల్గొన్నారు.

సదస్సుకు హాజరైన ప్రొఫెసర్లను సన్మానిస్తున్న అధ్యాపకులు

సీఎస్ఆర్ నిధులపై దృష్టి సారించాలి

అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి, జనవరి 19: జిల్లా అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను సేకరించాలని సంబంధిత అధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పీ చెన్నూరి రూపేశ్‌తో కలిసి సీఎస్ఆర్ నిధుల సేకరణపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద వచ్చే నిధులను జిల్లా అభివృద్ధికి వినియోగించాలన్నారు. సీఎస్ఆర్ నిధులను విద్య, వైద్య సదుపాయాలకు ఖర్చు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా వసతిగృహాలు, దవాఖానలు, అదనపు తరగతి గదులు, విద్యాసంస్థలకు వినియోగించేలా అధికారులు చూడాలన్నారు. జిల్లాలోని ఆయా పరిశ్రమల యాజమాన్యాలు సీఎస్ఆర్‌కు ఇవ్వాల్సిన నిధులు, ఇప్పటివరకు ఇచ్చినవి, ఇంకాఇవ్వాల్సిన బకాయిలపై దృష్టి సారించాలన్నారు. ఆయా నిధులతో గుర్తించిన పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పరిశ్రమల శాఖ జీఎం, ఎక్సైజ్, కార్మిక, కాలుష్య నియంత్రణ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శాఖల అధికారులు, సీపీఓ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర

రెవెన్యూ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

సంగారెడ్డి, జనవరి 19: జిల్లా రెవెన్యూ అసోసియేషన్ 2024 డైరీని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆవిష్కరించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాములు ఆధ్వర్యంలో కలెక్టర్ వల్లూరి క్రాంతితో కలిసి డైరీని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి దామోదరకు తన చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపా రు. గ్రామ రెవెన్యూ వ్యవస్థ ఎలా ఉండాలి, ధరణి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తయారు చేసిన నివేదికను మంత్రికి అందజేశారు. కార్యక్రమంలో ఎస్పీ చెన్నూరి రూపేశ్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డీఆర్ఓ మెంచు నగేశ్‌గౌడ్, ట్రైసా జిల్లా కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, గంగాధర్‌రావు, కోశాధికారి దశరథ్, ఉపాధ్యాయులు రాధాబాయి, పరమేశం, కార్తీక్‌కుమార్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు దినేశ్‌రెడ్డి, వరప్రసాద్, విజయ్‌కుమార్, రాజు పాటిల్, నాగరాజు, ప్రదీప్, మహదేవ్, నాగేశ్వర్‌రావు, స్వరూప, రూపా పాల్గొన్నారు.

రెవెన్యూ అసోసియేషన్ డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

యువ ఓటర్లపై దృష్టిపెట్టాలి

సంగారెడ్డి, జనవరి 19: యువ ఓటర్ల నమోదుకు అధికారులు, కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్లతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ద్వారా 18-19 ఏండ్ల వయస్సు గల వారిని ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. అనంతరం సంగారెడ్డి కలెక్టర్ వల్లూరి క్రాంతి జిల్లా అధికారులతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా ప్రత్యేక ఓటరు నమోదుపై దృష్టిసారించాలన్నారు. 20, 21 తేదీల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డీఆర్వో, ఆర్డీవోలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నారాయణఖేడ్, జనవరి 19: నారాయణఖేడ్ మండలం సంజీవన్‌రావుపేట్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు తమ్మలి నర్సింహులు, నర్సాపూర్‌కు చెందిన జిన్న నర్సమ్మ మృతి చెందారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఆయనవెంట నాయకులు శేరి రామకృష్ణ, దస్తగిర్ తదితరులు ఉన్నారు.

డీసీఎం బొల్తా : వ్యక్తి మృతి

హత్నూర, జనవరి 19: డీసీఎం బొల్తా పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని వడ్డెపల్లిశివారులో శుక్రవారం చోటు చేసుకుంది. హత్నూర ఎస్ఐ సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. హత్నూర మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలకు బియ్యం సరఫరాచేసే డీసీఎం వడ్డెపల్లి శివారులోని మలుపువద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సంగారెడ్డి పట్టణానికి చెందిన హమాలీ శివకుమార్ (38) అక్కడికక్కడే మృతిచెందగా, మరో కూలీకి గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలి

అందోల్, జనవరి 19: హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శనివారం నిర్వహించనున్న వీరశైవలింగాయత్ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని వీరశైవ లింగాయత్-లింగబలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పట్లోల సంగమేశ్వర్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం, డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర వీరశైవలింగాయత్, లింగబలిజ పెద్దలు, సంఘం నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు.

నేడు పంచాయతీ భవనం ప్రారంభం

జిన్నారం, జనవరి 19: గడ్డపోతారం గ్రామంలో హెటిరో పరిశ్రమ సీఎస్ఆర్ నిధులతో నూతనంగా నిర్మించిన మోడల్ గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆదివారం ప్రారంభించనున్నట్లు సర్పంచ్ ప్రకాశ్‌చారి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. హెటిరో పరిశ్రమ సహకారంతో రూ. 2.70కోట్ల నిధులతో పంచాయతీ కార్యాలయాన్ని అద్భుతంగా నిర్మించినట్లు తెలిపారు.

డంప్‌యార్డు నిర్మాణాన్ని అడ్డుకుంటాం

హత్నూర, జనవరి 19: మండలంలోని గుండ్లమాచనూర్ శివారులో డంప్‌యార్డు ఏర్పాటుకు అధికారులు శుక్రవారం స్థలాన్ని పరిశీలిస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీ టీపీవో చంద్రశేఖర్, శానిటరీ అధికారి విజయబాబు తమ సిబ్బందితో గ్రామశివారులో డంప్‌యార్డు ఏర్పాటుకు పనులు చేపట్టడంతో విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడకుచేరుకొని పనుల ను అడ్డుకున్నారు. ఇప్పటికే గ్రామ సమీపంలో పరిశ్రమలు ఉండడంతో కాలుష్యంతో గ్రా మస్తులు ఇబ్బందులు పడుతున్నారని, అదనంగా డంప్‌యార్డు ఏర్పాటుచేస్తే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తంచేశారు. అధికారులు డంప్‌యార్డు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జయంతిశేఖర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, గ్రామ స్తులు కృష్ణ, ప్రభాకర్, యాదయ్య, వెంకటేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గుండ్లమాచనూర్ శివారులో డంప్‌యార్డు పనులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

సమస్యల పరిష్కారానికి కృషి

రామచంద్రాపురం, జనవరి 19: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని శ్రీసాయినగర్‌కాలనీలో బల్దియా అధికారులతో కలిసి బస్తీదర్శన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను కార్పొరేటర్, అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కార్పొరేటర్ బస్తీదర్శన్‌లో భాగంగా తమ దృష్టికి వచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపకమిషనర్ సురేశ్, శానిటేషన్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, ఏఈ ప్రభు, విద్యుత్‌శాఖ ఏఈ ప్రశాంత్ పాల్గొన్నారు.

కార్పొరేటర్‌కు వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

అధిక సాంద్రత పద్ధతితో అధిక లాభాలు

చౌటకూర్, జనవరి 19: మండల కేంద్రమైన చౌటకూర్‌లో 'అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు'పై అవగాహన కల్పించారు. శుక్రవారం స్థానిక రైతువేదికలో పత్తి సాగులో క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరువాక కేంద్రం సమన్వయకర్త రాహుల్ విశ్వకర్మ, జోగిపేట వ్యవసాయ సహాయ సంచాలకురాలు అరుణ, మండల వ్యవసాయాధికారి చైతన్య, సర్పంచ్ వీరమణీమొగులయ్య పాల్గొన్నారు.

జోగిపేటలో రైల్వే రిజర్వేషన్ కేంద్రం ప